నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్ - నిర్మల్
12 | నిజామాబాద్ సోమవారం 28 ఏప్రిల్ 2025 | ADILABAD NIRMAL



ఇంద్రవెల్లిలో పార్టీ జెండా ఎగురవేస్తున్న నాయకులు, కార్యకర్తలు



కుబీర్ : బస్సులో వరంగల్ తరలుతున్న కిరణ్ కుమ్రేవార్, బీఆర్ఎస్ కార్యకర్తలు



నేరడిగొండ : కాన్వాయ్‌లో వరంగల్‌కు సభకు వెళ్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నిర్మల్ నుంచి వరంగల్‌కు బయల్దేరిన వాహన శ్రేణి



ఖానాపూర్ నుంచి భారీ ర్యాలీగా వెళ్తూ..

ఖానాపూర్ : బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్

# గులాబీ పండుగ

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో కదిలిన శ్రేణులు

- జెండాలను ఆవిష్కరించి.. వాహనాలను ప్రారంభించి..
- దారులన్నీ ఎల్కతుర్తి వైపు..
- గులాబీమయమైన చౌరస్తాలు
- జై తెలంగాణ.. జైజై కేసీఆర్ నినాదాల హోరు
- టీవీలకు అతుక్కుపోయి కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న జనం



ఇచ్చోడ : రజతోత్సవ సభకు బస్సులో బయల్దేరుతూ..



భైంసాలో ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు విలాస్ గాదేవార్

మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్/నిర్మల్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ) : వరంగల్‌లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఊరూ.. వాడలన్నీ కదిలాయి. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీ జెండాలు ఆవిష్కరించి, వాహనాలను ప్రారంభించగా ఎల్కతుర్తి వైపునకు సాగాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దండులా తరలివచ్చి జై తెలంగాణ.. జైజై కేసీఆర్.. నినాదాలతో హోరెత్తించగా దారులన్నీ మారుమోగాయి. ఎటు చూసినా గులాబీ జెండాలే దర్శనమిచ్చాయి. ఇక టీవీలకు అతుక్కుపోయిన సబ్బండవర్గాలు ఆద్యాంతం అధినేత కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నాయి.

### ఆదిలాబాద్ నుంచి దండులా..

ఆదిలాబాద్ జిల్లా నుంచి 45 డిగ్రీల సెల్సియస్‌కుపైగా ఎండలను సైతం లెక్క చేయకుండా తమ ప్రియతమ నాయకుడు కేసీఆర్ ప్రసంగాన్ని వినడానికి రెట్టించిన ఉత్సాహంతో వరంగల్ బాట పట్టారు. ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి బయలుదేరే వాహనాలను మాజీ మంత్రి జోగు రామన్న జెండా ఊపి ప్రారంభించారు. బతుకమ్మలతో మహిళలు తరలిరాగా రామన్న బతుకమ్మను ఎత్తుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బోథ్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో వాహనాల్లో గులాబీ పార్టీ శ్రేణులు బయలుదేరాయి. స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నృత్యాలు చేశారు. వందలాది వాహనాలతో జాతీయ రహదారిపై నుంచి వరంగల్ వైపు కదిలిలారు. ఉదయం గ్రామాల్లో గులాబీ జెండాలను ఎగురవేశారు. వరంగల్ సభకు వెళ్లే గులాబీ శ్రేణులతో గ్రామాలు పండుగ వాతావరణాన్ని తలిపించాయి.

### నిర్మల్ నలువైపుల నుంచి..

నిర్మల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలోని గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మాజీ జడ్పీ చైర్మన్ కొరిపెల్లి విజయలక్ష్మి, నిర్మల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాంకిషన్‌రెడ్డిలు జెండాను ఊపి బస్సులను ప్రారంభించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. రజతోత్సవ సభకు తరలిన వారిలో మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాం సుందర్ ఉన్నారు. భైంసా పట్టణంలోని ఎన్ఆర్ గార్డెన్‌లో ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమి తి సభ్యుడు విలాస్ గాదేవార్ జెండాను ఎగురవేశారు. రాహుల్ నగర్‌లో ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ జెండాను ఆవిష్కరించారు. రజతోత్సవ సభకు ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ సంఖ్యలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. ముందుగా గాంధీనగర్‌లోని క్యాంపు కార్యాలయం నుంచి వాహనాలను జాన్సన్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అక్కడి నుంచి జగన్నాథ్‌చౌరస్తా వరకు రెండు కిలో మీటర్ల పొడవుతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ పథకాన్ని ఆవిష్కరించారు.



నిర్మల్ : తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ జడ్పీ చైర్పర్సన్ విజయలక్ష్మి–రాంకిషన్‌రెడ్డి, లోలం శ్యాంసుందర్



తలమడుగు : మాండ సంతోష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బతుకమ్మలతో ర్యాలీ తీస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న, మహిళలు

## వైభవంగా లక్ష దీపోత్సవం

బాసర, ఏప్రిల్ 27 : బాసర గోదావరి ఘాట్ వద్ద ఆదివారం సాయంత్ర లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకుని పండిత్ మహారాజ్ డాకే గురూజీ ఆధ్వర్యంలో దీపోత్సవాన్ని నిర్వహించగా.. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ గోదావరి ఘాట్ దీపాల కాంతులతో దేదీప్యమానంగా వెలిగి పోయింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



దీపోత్సవంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

## తడిసిన ధాన్యం

దస్తురాబాద్/పెంబి, ఏప్రిల్ 27 : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి రైసు మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు. విద్యుత్ సరఫరాలతో అంతరాయం ఏర్పడింది. అలాగే పెంబితోపాటు మందపల్లి గ్రామంలో శనివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. కోతకు వచ్చిన వరి పంట నేలకొరగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## టీవీ, ఫోన్‌లకు అతుక్కుపోయిన జనం

తాంసి(భీంపూర్), ఏప్రిల్ 27 : వరంగల్ బీఆర్ఎస్ సభలో కేసీఆర్ సందేశం వినడానికి తాంసి, భీంపూర్ మండలాల ప్రజలు ఆసక్తి చూపారు. భీంపూర్ మండలం కరంజి(టీ), గోముత్రి తదితర గ్రామాల్లో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు రైతులు కూలీలు, యువత, పార్టీ కార్యకర్తలు, టీవీలు, సెల్ ఫోన్‌లో లీనమయ్యారు. కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించారు.



## కేసీఆర్‌పై అభిమానం చాటిన యువకుడు

తలమడుగు, ఏప్రిల్ 27 : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభిమానిగా బీఆర్ఎస్ పార్టీపై కేసీఆర్‌పై, కేటీఆర్‌పై మండల కేంద్రానికి చెందిన మాండ సంతోష్ తన అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా చలో వరంగల్ సభకు హెర్ కటింగ్‌లో బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ అని రాతగా వేసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఇంటికి చేరారు.



## ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

హాల్‌టికెట్ నంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు



ఎదులాపురం, ఏప్రిల్ 27 : మోడల్ స్కూల్ ఆరో తరగతితోపాటు 7 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. విద్యార్థుల కోసం రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాత హౌజింగ్ బోర్డులోని సరస్వతీ శిశుమందిర్, బంగారుగూడలోని మోడల్ స్కూల్‌లో కేంద్రాలను ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరిగాయి. మోడల్ స్కూల్, సరస్వతీ శిశు మందిర్ పరీక్ష కేంద్రాలను డీఈవో శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. ఉదయం 6వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షకు 1059 మంది దరఖాస్తులు చేసుకోగా.. 879 హాజరు కాగా 180 మంది గైర్హాజరైనట్టు తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 10వ తరగతి ఖాళీ సీట్ల కోసం మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 774 దరఖాస్తులు చేసుకోగా 629 హజరై 145 మంది గైర్హాజరైనట్టు డీఈవో పేర్కొన్నారు.